# ICAR-NBAIR conducts village level farmer's training at Chintapalli, Andhra Pradesh under AICRP-BC tribal sub plan

ICAR—NBAIR, Bengaluru, under the supervision of Dr. Chandish R Ballal, Director and coordination of Dr. M. Nagesh, Pr. Scientist (Nematology) and Dr. A. N. Shylesha, Pr. Scientist (Entomology), organized a collaborative training cum input-supply program on Ecologically-safe management of rhizome and root rot in turmeric and ginger using biocontrol agents to the farming community in the tribal areas of Visakhapatnam with the help of KVK, Bhagavathula Charitable Trust (BCT), Visakhapatnam, under AICRP BC (All India Coordinated Research Project on Biological control of crop pests, diseases, nematodes and weeds) – Tribal Sub Plan. Two hands-on training programs were conducted on 4th and 5th September 2018 in Thajangi and G. Madugula villages of Chintapalli (Near Visakhapatnam) to empower the farmers cultivating turmeric and ginger in these tribal areas on the use of biological means of soft rot and rhizome rot management and the resultant benefits in terms of crop, soil and environmental health, preservation of natural bio diversity, value addition to the produce etc. During the training, the farmers were provided with package of practices for biological control of the soil and tuber-borne diseases of turmeric and ginger using beneficial biocontrol agents viz., *Trichoderma viride, T. harzianum, Nematotox*, *Pseudomonas fluorescens* etc.

Dr. Sailaja, Scientist In-charge explained the role of KVK BCT, Vishakhapatnam in promotion of organic agriculture in tribal areas. The SMSs from KVK BCT, Dr. Nagendraprasad and Dr.Subba Reddy explained the techniques and application methods involving *Trichoderma* and nematotoxic formulations for seed, protray, transplant and post-plant treatments. Enrichment of farmyard manure, vermicompost and oil cakes with biocontrol agents were also demonstrated with the help of the subject matter specialists from KVK BCT.

As a part of AICRP BC-TSP program, Dr. Chandish R Ballal, Director, NBAIR and Sri Ram Murthy, Chairman, BCT, Vishakhapatnam distributed WP and liquid formulations of these bioagents to 125 farmers (tribal beneficiaries) including 50 beneficiaries from Thazangi and 25 from G. Madugula. Dr. Chandish R Ballal suggested that NBAIR would offer technical help and training in establishing start-ups in production of macrobial and microbial biocontrol agents to KVKs, BCT, Farmer Producer Organizations (FPOs) for the benefit of youth, women and artisans in these tribal areas.




**Director ICAR-NBAIR chaired the meeting with scientists, KVK in charge and village heads**

# మన్యంలోనూ కత్తెర పురుగు ఉద్ధృతి

**చింతపల్లి, న్యూస్‌టుడే:** గిరిజన ప్రాంతాల్లో మొక్కజొన్నతోపాటు అపరాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పసుపు వంటి పంటల్లో కత్తెరపురుగు ఉద్ధృతి ఉన్నట్టు గుర్తించామని బెంగుళూరులోని జాతీయ వ్యవసాయ కీటక వనరుల సంస్థ (ఎన్‌బీపీఐఆర్) ప్రధాన శాస్త్రవేత్తలు నగేష్, శైలేష తెలిపారు. భాగవతుల ఛారిటబుల్ ట్రస్ట్ (బీసీటీ) కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్‌తో కలసి వీరు బుధవారం చింతపల్లి, జి.మాడుగుల మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించారు. రైతులు సాగుచేస్తున్న వివిధ రకాల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ అమెరికాకు చెందిన కత్తెర పురుగు మూడేళ్ల కిందటే భారతదేశంలోకి ప్రవేశించినట్టు తెలిపారు. ఈ పురుగు ఉద్ధృతి ఈ ఏడాది కర్ణాటక రాష్ట్రంలో అధికంగా ఉన్నట్టు గుర్తించామన్నారు. ఆలస్యంగా వేసిన మొక్కజొన్న సుడులు, ఆకులపై ఈ పురుగు అధికంగా ఉందన్నారు. తగిన సస్యరక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా చాలావరకూ నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు. చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ రమణారెడ్డి, కీటక విభాగం శాస్త్రవేత్త రమేష్‌నాయక్‌లతో పంటలను ఆశిస్తున్న కత్తెర పురుగు, దాని నివారణ చర్యలపై చర్చించారు.



తాజంగిలో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

### జీవశిలీంద్ర నాశకాలతో తెగుళ్ల నియంత్రణ

**జి.మాడుగుల, న్యూస్‌టుడే:** జీవశిలీంద్ర నాశకాలను వాడటం ద్వారా తెగుళ్లను నివారించవచ్చని డాక్టర్ నగేష్ తెలిపారు. జి.మాడుగుల మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో జీవ శిలీంద్ర నాశకాల వాడకం ద్వారా పసుపు, అల్లం పంటలలో దుంపకుళ్లు నివారణ, నియంత్రణ చర్యలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయంలో చీడపీడల వలన దాదాపు 50 శాతంపైనే నష్టం జరుగుతుందన్నారు. తెగుళ్ల నివారణకు ముందుగా ట్రైకోడెర్మా వాడాలన్నారు. పసుపును కల్తీలేని విధంగా సహజ సేంద్రియ విధానంలో పండిస్తే మార్కెట్లో గిరాకీ అధికంగా ఉంటుందన్నారు. పసుపు, అల్లం పంటలను నారు పెంచి నాటుకోవడం వలన విత్తనంపై దాదాపు రూ. 10 వేలు ఆదాయం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేతలు శైలేష, సుబ్బారెడ్డి, ఎంపీపీ వరహాలమ్మ, సస్యరక్షణ శాస్త్రవేత్త నాగేంద్రప్రసాద్, ఉద్యానశాఖ అధికారిణి బిందు, ఎంపీఈఓలు శ్రీను, బేబి రత్నం పాల్గొన్నారు.

# కత్తెర పురుగు నియంత్రణ సాధ్యమే

**బెంగుళూరు జాతీయ వ్యవసాయ కీటక వనరుల సంస్థ ప్రధాన శాస్త్రవేత్త నగేష్**

**చింతపల్లి, సెప్టెంబరు 5 :** మొక్కజొన్న పంటను నాశనం చేస్తున్న కత్తెర పురుగును యాజమాన్య పద్ధతుల ద్వారా నియంత్రించవచ్చునని బెంగుళూరు జాతీయ వ్యవసాయ కీటక వనరుల సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నగేష్ అన్నారు. బుధవారం బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్‌తో కలిసి బెంగుళూరు శాస్త్రవేత్తల బృందం లంబసింగి, తాజంగి, వంజరి ప్రాంతాల్లో గిరిజనులు సాగు చేస్తున్న మొక్కజొన్న, చిరుధాన్యాలు, కూరగాయల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ మొక్కజొన్న సాగులో ప్రధాన సమస్యగా మారిన కత్తెర పురుగు అమెరికా దేశానికి చెందినదన్నారు. మూడేళ్ల క్రితమే మన దేశానికి వలస వచ్చిందని, ఏటా పురుగు ఉధృతి అధికం కావడంతో దీనిపై శాస్త్రవేత్తలు దృష్టి సారించారని చెప్పారు. దీని వల్ల పంట 20 శాతానికిపైగా నాశనమవుతుందని, పంట తొలిదశ సుడులలోనూ, ఆకుల్లోనూ ఈ పురుగు ఉంటుందన్నారు. తొలిదశలోనే ఇమామేక్టిన్ బెంజోయేట్ మందు పది లీటర్ల నీటిలో నాలుగు గ్రాములు కలిపి ఎకరా పొలానికి పిచికారీ చేయడం ద్వారా పురు గును నివారించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ రమణారెడ్డి, కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ రమేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

ఆంధ్రజ్యోతి Thu, 06 September 2018
epaper.andhrajyothy.com/c/31910117

# జీవ శిలీంధ్ర నాశకాలతో తెగుళ్ల నివారణ

- ఎన్‌బీఏఐఆర్ డైరెక్టర్ డాక్టర్ చండీష్ బల్లాల్
- పసుపు, అల్లం సాగుదారులకు అవగాహన సదస్సు

**తాజంగి(చింతపల్లి), సెప్టెంబరు 4 :** విశాఖ మన్యంలో సాగవుతున్న పసుపు, అల్లం పంటల్లో జీవశిలీంధ్ర నాశకాల విని యోగంతో తెగుళ్లను నివారించుకోవచ్చునని బెంగుళూరు ఎన్‌బీఏఐఆర్(జాతీయ వ్యవసాయ కీటక వనరుల సంస్థ) సంచాలకులు డాక్టర్ చండీష్ బల్లాల్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండలం తాజంగిలో జీవశిలీంధ్ర నాశకాల వినియో గంపై బీసీటీ కృషి విజ్ఞాన కేంద్ర రైతులకు అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంత ఉద్యాన పం టల సాగుకు అత్యంత అనుకూలమన్నారు. ఈ పంటల్లో దుంప కుళ్లు, ఇతర తెగుళ్ల కారణంగా 50 శాతానికిపైగా దిగుబడి తగ్గు తుందన్నారు. పంటకు తెగుళ్లు ఆశించక ముందే రైతులు ముంద స్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంటలను ప్రకృతి సేద్యం ప ద్ధతుల్లో సాగు చేసుకోవాలని సూచించారు. గిరిజన రైతులు ఎఫ్‌పీవోగా ఏర్పడి పండించిన పంటను నేరుగా మార్కెట్‌లో విక్ర యించుకుని అధికధర పొందడం శుభపరిణామన్నారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.నగేష్ మాట్లాడుతూ తెగుళ్ల నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా ట్రైకోడెర్మా మందులను ఉపయోగించాలని సూచించారు. పొడి మందును విత్తనశుద్ధి కోసం లీటరు నీటిలో ఐదు గ్రాములు చొప్పున కలిపి, ఈద్రావణంలో విత్తనాన్ని 15 నిమిషాలపాటు ఉంచడం వల్ల తెగుళ్లు నివారించుకోవచ్చునన్నారు. అనంతరం రైతులకు ట్రైకోడెర్మా విరిడి మందును ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త శైలేష్, ఉద్యాన శాస్త్రవేత్తలు జీవీ సుబ్బారెడ్డి, సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్, చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ శివ కుమార్, గిరిజన వికాస్ కార్యదర్శి నెల్లూరి సత్యనారాయణ పాల్గొన్నారు.



ట్రైకోడెర్మావిరిడి మందులను పంపిణీచేస్తున్న చండీష్

# వాణిజ్య పంటలపై అవగాహన సదస్సు

**జి.మాడుగుల, సెప్టెంబరు 5:** ఏజెన్సీలో వాణిజ్య పంటలైన పసుపు, అల్లం సాగులపై జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని జాతీయ వ్యవసాయ కీటక వనరుల సంస్థకు చెందిన శాస్త్రవేత్త నగేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోగల వెలుగు కార్యాలయంలో ఆ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని రైతులకు ఆయా పంటలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త నగేష్ మాట్లాడుతూ పసుపు, అల్లం, దుంపలను జీవ శిలీంధ్ర నాశకం వినియోగించడం వల్ల దుంపకుళ్లు నివారణ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరహాలమ్మ, శాస్త్రవేత్తలు బండి నగేంద్రప్రసాద్, ఉద్యానశాఖ అధికారిణి సీహెచ్ బిందు, ఎంపీఈవో శ్రీను, బేబీ రత్నం, రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 06 September 2018
epaper.andhrajyothy.com/c/31910073

# శిలీంధ్రాల వినియోగంతో తెగుళ్ల నివారణ

**చింతపల్లి, న్యూస్‌టుడే:** జీవ శిలీంధ్రాల వాడకం ద్వారా పంటల్లో తెగుళ్లను నివారించవచ్చని జాతీయ వ్యవసాయ కీటక వనరుల సంస్థ సంచాలకుడు డాక్టర్ చండీష్‌బల్లాల్ చెప్పారు. తాజంగిలో బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పసుపు, అల్లం పంటల్లో దుంపకుళ్లు తెగులు నివారణ, నియంత్రణ పద్ధతులపై రైతులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. గిరిజన వికాస్ సంస్థ సహకారంతో ఏర్పాటైన ఈ శిక్షణలో పంటలను ఆశిస్తున్న తెగుళ్లు, నివారణ చర్యలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. తెగుళ్లు వచ్చిన తర్వాత చర్యలు తీసుకునే కంటే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం ద్వారా పంట నష్టాన్ని నివారించవచ్చన్నారు. తెగుళ్ల నివారణకు జీవ శిలీంధ్రాలను తయారు చేయడాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ శైలేష్ డాక్టర్ శైలజ, నాగేంద్రప్రసాద్, సుబ్బారెడ్డి, డాక్టర్ శివకుమార్, గిరిజన వికాస్ సంస్థ సంచాలకుడు సత్యనారాయణ, ఆంధ్రాకశ్మీర్ రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులు సింహాచలం, రాంబాబు పాల్గొన్నారు.




జీవ శిలీంధ్రాల తయారీపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

## నూతన వ్యవసాయ విధానాలను ఆచరించాలి

మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ విధానాలను ఆచరించాలని అనకాపల్లి రైతు శిక్షణ కేంద్రం సహాయ సంచాలకుడు శ్రీనివాస్ రైతులకు సూచించారు. చౌడుపల్లి పంచాయతీలో రైతులతో మంగళవారం సమావేశమయ్యారు. గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో ఎంపిక చేసిన రైతులకు వివిధ అంశాలపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించి శిక్షణ ఇచ్చారు. విత్తన ఎంపిక మొదలు పంట కోతల వరకు ఆధునిక విధానాలను ఆచరించాలన్నారు.